# రెండు విరుద్ధమైన విశ్వాసాలు, రెండు విరుద్ధమైన పర్యవసానాలు

## అంశం : 406

**ఇహలోకంలో సుఖభోగాల్లో మునిగి తేలుతూ, పసందైన జీవితాన్ని గడిపే అవిశ్వాసులు ప్రాపంచిక జీవితంలో విశ్వాసుల వివశత్వం, నిస్సహాయతలను చూసి నవ్వుతారు, హేళన చేస్తారు. అయితే పరలోకంలో విశ్వాసులు పసందైన జీవితం గడుపుతూ అవిశ్వాసుల వివశత్వం, నిస్సహాయతలను చూసి నవ్వుతారు, హేళన చేస్తారు.**

"ప్రపంచంలో విశ్వసించినవారిని నేరస్తులు హేళన చేస్తుంటారు. వారిముందు నుండి వెళ్ళేటప్పుడు మాటిమాటికీ కళ్ళు గీటుతూ వారి వైపు సైగలు చేసేవారు. తమ కుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్ళేటప్పుడు సంబరపడుతూ వెళ్ళేవారు. వారిని చూసినప్పుడు, 'వీరు దారి తప్పారు' అని అనేవారు. వాస్తవానికి వారు వారిపై కాపలాదారులుగా నియమించి పంపబడలేదు. ఈనాడు విశ్వసించినవారు అవిశ్వా సులను చూసి నవ్వుతున్నారు, ఉన్నత పీఠాలపై కూర్చుండి వారి స్థితిని చూస్తున్నారు. దొరికింది గదా అవిశ్వాసులకు వారు చేస్తూ ఉండిన చేష్టలకు పుణ్యఫలం." (ఖుర్‌ఆన్, ముతప్ఫిఫీన్: 29-36)